బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లి పందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (14 నవంబరు 2026, శనివారం), రేపు (15 నవంబరు 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9550128306** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

నగలపెట్టె కాదు.. ఆహ్వాన శుభలేఖ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఇదేదో నగలపెట్టె అనుకుంటే పొరపడినట్టే. విశాఖపట్నానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంట్లో పెళ్లికి రావాలంటూ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో ఉన్న మిత్రుడిని ఆహ్వానిస్తూ అందించిన శుభలేఖ పెట్టె ఇది. పెట్టెలోపల వరుడు, వధువు, ముహూర్తం తదితర వివరాలతో పాటు, వినాయకుడి ప్రతిమ, రెండు చిన్నపాటి సీసాల్లో డ్రైఫ్రూట్స్ ఉంచారు. డిజిటల్ యుగంలోనూ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అధిక ఖర్చుతో ఇలా శుభలేఖలు తయారు చేయడం అరుదని స్థానికులు చెబుతున్నారు. ఈ శుభలేఖను చూసేందుకు పలువురు ఆసక్తి చూపారు.





శుభలేఖపెట్టె, (అంతర చిత్రంలో) లోపల వివరాలు, ఎండుఫలాల బాక్స్‌లు

16 నుంచి మానవ హక్కుల కమిషన్ క్యాంపు కోర్టు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల కమిషన్ (ఏపీఎస్‌హెచ్‌ఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 20 వరకు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 మధ్య రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో క్యాంపు కోర్టు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉమ్మడి జిల్లా పరిధిలోని తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, పోలవరం జిల్లాలను కలుపుకొని ప్రతినెల మూడో వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు రాజమహేంద్రవరంలో నెలవారీ క్యాంపు కోర్టు నిర్వహించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. నాలుగు జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అవసరమైన దస్త్రాలు, వివరాలతో ఈ క్యాంపు కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ విభాగాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు స్వయంగా హాజరై కేసుల వివరాలను కమిషన్‌కు సమర్పించాలన్నారు. ఆదేశాలను సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

గౌతమీ గ్రంథాలయం.. అద్భుతాల నిలయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పూర్వీకులు రచించిన తాళపత్ర గ్రంథాలు.. తామ్ర శాసనాలు. . అరుదైన వైమానిక శాస్త్రాలు.. మహనీయుల చేతి రాత ప్రతులు కొలువైన పురాతన గ్రంథాలయం గోదావరి తీరంలో నెలకొని ఉంది. ఎందరో త్యాగధనుల పుణ్యఫలంతో ఏర్పడిన గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయం పరిశోధకులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు వరంగా మారింది. ప్రత్యేకించి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వేలాదిమంది అభ్యర్థులు ఇక్కడ చదువుకుంటారు. గ్రంథాలయ వార్షోత్సవాలు సందర్భంగా..

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



తామ్ర శాసనాలు

అరుదైన పుస్తకాలు..

- రాజమహేంద్రవరం నగరాన్ని పాలించిన రాజరాజనరేంద్రుడి పట్టాభిషేక సంచిక ఇక్కడ చదువుకోవచ్చు. 1858లో ప్రచురితమైన సంస్కృత బైబిల్, 17, 18, 19, 20వ శతాబ్దాలకు చెందిన 417 తాళపత్ర ప్రతులు, 13, 14వ శతాబ్దానికి చెందిన తామ్ర శాసనాలు, మొదటి ఎన్‌సైక్లోపీడియా.
- భరద్వాజ మహర్షి రాసిన వైమానిక శాస్త్రం, 1862లో రచించిన హిత సూచిని, 1833లో ప్రచురితమైన చట్టము - శాసనాలు, 1784లో ప్రచురితమైన పొలిటికల్ హిస్టరీ ఆఫ్ ఇండియా, విన్నకోట వెంకటరత్న శర్మ రచించిన భగవద్గీత-బైబిల్-ఖురాన్, కబీర్ రాసిన అభంగాలు వంటి అరుదైన గ్రంథాలు నిక్షిప్తమై ఉన్నాయి.
- శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం చేతి రాత ప్రతి, మెకంజీ రాతప్రతి, చేతితో తయారైన పేపరు పుస్తకాలు, 40వేల వరకు ప్రాచీన గ్రంథాలు ఉన్నాయి. వీటిలో చింతామణి, వివేక వర్ధిని, కళావతి, ఆంధ్ర మహిళ, గృహలక్ష్మి, భారతి వంటి పూర్వకాలపు పత్రికలు చూడవచ్చు.



గౌతమీ గ్రంథాలయంలో నిక్షిప్తమైన 417 తాళపత్ర గ్రంథాలు

పాఠకులకు అందుబాటులో..

వందేళ్లకు పైబడిన పురాతన గ్రంథాలు, ఆధునిక రచనలు, పోటీ పరీక్షలకు సంబంధించి సుమారుగా 1.40లక్షలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. 6వేల మందికిపైగా శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నారు. రోజూ 250 నుంచి 270 మంది వస్తుంటారు. 1950కి ముందు రాసిన అరుదైన గ్రంథాలను 50లక్షల పేజీల వరకు డిజిటలైజేషన్ చేశాం. ప్రస్తుతం తాళపత్ర గ్రంథాల డిజిటలైజేషన్ అవుతోంది.

- గంటా శ్రీదేవి, గ్రంథాలయాధికారిణి



ధరణి బియ్యం ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల అధికారులు

16 ప్రత్యేక కౌంటర్లలో బియ్యం విక్రయాలు

వి.ఎల్.పురం, ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 16 ప్రత్యేక కౌంటర్లలో ప్రజలకు తక్కువ ధరకు సన్నబియ్యం అందిస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిణి(డీఎస్‌వో) పార్వతి, పౌరసరఫరాల సంస్థ డీఎం బి.గణేష్ తెలిపారు. శుక్రవారం ధవళేశ్వరం రైతుబజార్‌లో ధరణి సన్నబియ్యం విక్రయ కౌంటర్‌ను ప్రారంభించారు. అనంతరం నగరంలోని పలు కౌంటర్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయట మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను దృష్టిలో పెట్టుకుని తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు.

ఈ ప్రాంతాల్లో..

జిల్లాలోని రాజమహేంద్రవరం వి.ఎల్.పురం, గణేష్‌చౌక్, నటరాజ్ సెంటర్, క్వారీ సెంటర్, శంభూనగర్, వై.జంక్షన్, లాలాచెరువు, ధవళేశ్వరం, మండపేట రైతుబజార్లతోపాటు ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు, కొవ్వూరు, సీతానగరం, గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కౌంటర్లలో బీపీటీ రకం బియ్యం కిలో కేవలం రూ49కు, కేఎన్‌ఎం రకం బియ్యం కిలో రూ.50కు చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 13,800 మందికి దాదాపు 3,670 క్వింటాళ్ల బియ్యం విక్రయించి రాష్ట్రంలోనే జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. సహాయ పౌరసరఫరాల అధికారి ఎం.నాగంజనేయులు, రాజమహేంద్రవరం గ్రామీణ తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంఎస్‌వో ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగారాధన

అత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నాగుల చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, అత్రేయపురం



వెండి కవచాలంకరణలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ముగిసిన తిరునక్షత్ర ఉత్సవాలు



భక్తులకు హారతి చూపుతున్న అర్చకస్వామి

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఉప ఆలయంలో వేంచేసి ఉన్న ఆళ్వార్ సన్నిధిలో మనవాళ మహాముని తిరునక్షత్ర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. నీరాజనం, ద్రవిడ వేదపారాయణం, బాలభోగం, ప్రాకారోత్సవం తదితర కార్యక్రమాలను అర్చకులు రమణీయంగా నిర్వహించారు. శ్రీవారి అష్టోత్తర నామార్చన, కల్యాణం క్రతువులు జరిగాయి. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈవో సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. **– న్యూస్‌టుడే, వాడపల్లి (అత్రేయపురం)**

స్థానిక అభ్యర్థికే మేయర్ టికెట్

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, చిత్రంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వీర్రాజు, భాజపా నాయకులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థికే మేయర్ టికెట్ కేటాయిస్తామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. మేయర్ టికెట్‌పై కార్యకర్తల అభిప్రాయం సేకరించారు. తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భాజపా ముందుకు సాగుతుందన్నారు. మేయర్ పీఠాన్ని భాజపా కైవసం చేసుకుంటుందనే ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కూటమి మంచి ఫలితాలను సాధించిందన్నారు.

సీఐఐ సదస్సుకు మంచి ఆదరణ..

గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామని మాధవ్ వెల్లడించారు. కుంభమేళా తరహాలో నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ సదస్సుకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల బాధ్యుడు మధుకర్‌జీ, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నన్నయ' వీసీకి యునెస్కో పురస్కారం



రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎన్.ప్రసన్నశ్రీకి యునెస్కో వరల్డ్ ఎక్స్‌లెంట్ అవార్డు-2026 లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన సమాజాలకు చెందిన 19 భారతీయ గిరిజన భాషలకు లిపులను రూపొందించినందుకు ఈ పురస్కారం పరించింది. ఇంఫాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఉత్తర భారతదేశంలోని ప్రముఖ వ్యక్తుల సత్కారం, మణిపురి భాషకు శాస్త్రీయ హోదా కల్పించాలనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో అవార్డు ఇచ్చారు. యునెస్కో ఛాప్టర్ మణిపుర్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వీసీ విశ్వవిద్యాలయం నుంచి ఆన్‌లైన్ విధానంలో హాజరై అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన భాషలకు లిపులను రూపొందించడం ద్వారా వారి మౌఖిక సాహిత్యం, జానపద కథలు, సంప్రదాయ జ్ఞానం భావితరాలకు అందుతాయన్నారు. మణిపురి భాషకు శాస్త్రీయ హోదా కల్పనకు జరుగుతున్న ప్రయత్నాలను ఆమె అభినందించారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

● ఏలూరు రేంజి ఐజీ అశోక్‌కుమార్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అసాంఘిక శక్తులను బైండోవర్ చేసి, హద్దుమీరితే ఉక్కుపాదం మోపాలని ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ హెచ్చరించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ నరసింహకిషోర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా పోలీసు అధికారులను అభినందించారు. భద్రత ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల నిర్వహణ తీరు తదితర అంశాలపై సూచనలు చేశారు. రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని, అవసరమైన చోట్ల నిరంతర డ్రోన్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచి ఇంటెలిజెన్సు వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు కుల, మత, రాజకీయ, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే సామాజిక మాధ్యమ పోస్టులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, సెంట్రల్ జోన్ అసిస్టెంట్ ఎస్పీ తరుణ్ పహ్వా, ఏఆర్ ఏఎస్పీ ఎల్.చెంచిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏలూరు రేంజి ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిషోర్

తొలిచేస్తోన్న తియ్యని శత్రువు..

➥ నేడు వరల్డ్ డయాబెటిక్ డే

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

మధుమేహం.. వివిధ రోగాలతో బాధపడుతున్న వారిలో 75 శాతం మందికి ఇదే ప్రధాన సమస్య. ఒళ్లు గుల్ల చేసి ప్రతి అవయవాన్నీ దెబ్బతీస్తోంది. రక్తంలో చక్కెర స్థాయి 100 దాటితే ప్రమాదమేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు.. పరిమితికి మించి తినడం.. శారీరక శ్రమ లేకపోవడం.. తీవ్ర ఒత్తిడి.. వ్యసనాలు.. తీరిక లేని జీవనశైలితో ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడం కారణంగా నిలుస్తోంది.

ఎన్‌సీడీ సర్వేలో పీడితులు..

జిల్లా వ్యాప్తంగా వైద్యఆరోగ్యశాఖ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్(అసంక్రమిత వ్యాధులు) సర్వే చేపడుతోంది. ఇప్పటికే నాలుగు విడతల్లో మధుమేహం, బీపీ, క్యాన్సర్ తదితర పరీక్షలు చేశారు. జిల్లాకు సంబంధించి 18 ఏళ్ల పైన వయస్సున్న 16 లక్షల మందికి పైగా పరీక్షలు చేయగా 2.20 లక్షల మందికి మధుమేహం ఉన్నట్లు తేలింది. పదిశాతం మంది సర్వేకు హాజరుకాలేదు. గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ, కాలేయ వ్యాధులతో పాటు కంటి చూపు మందగించడం, మతిమరుపు వంటి జబ్బులెన్నో తలెత్తుతున్నాయి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోని జనరల్ మెడిసిన్ విభాగానికి గుండె, పక్షవాతం, జ్వరాలు, థైరాయిడ్, నొప్పులు ఇతరత్రా సమస్యలతో వచ్చే రోగుల్లో 75 శాతం మందికి షుగరు ఉంటుందంటే వివిధ అవయవాలపై మధుమేహం ప్రభావం ఎంతగా ఉందో అర్థమవుతోంది.

అయిదేళ్ల క్రితం..

కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన సర్వే వివరాల ప్రకారం.. ఉమ్మడి జిల్లాలో 27.6 శాతం మంది పురుషులు, 21.7 శాతం మంది మహిళల్లో మధుమేహం ఉన్నట్లు తేలింది.

జీవనశైలి మార్చుకుంటేనే..

ఉదయం, సాయంత్రం ఆగకుండా అరగంటైనా నడవాలి. శారీరక శ్రమ ఉండాలి. వ్యాయామం, యోగా, ధ్యానం వంటివి ఒత్తిడి దూరం చేస్తాయి. కొవ్వు పదార్థాలు తినకుండా శరీరానికి చేదును అలవాటు చేయాలి. పచ్చి కూరగాయల రసం, ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవాలి.

జిల్లాలో ఎన్‌సీడీ సర్వే వివరాలు ఇలా..

- జిల్లాలో 18 ఏళ్ల పైబడిన వారు: 18,29,749
- సర్వే పూర్తయిన వారు: 16,57,728(90.60 శాతం)
- మధుమేహం ఉన్నవారు: 2,19,990

అప్రమత్తంగా లేకుంటే ముప్పు..



పాతికేళ్లలోపు వారు మధుమేహం సోకితే వ్యాయామం, ఆహార అలవాట్లతో తగ్గిపోతుందని భావిస్తున్నారు. మందులేసుకోవడం మానేస్తున్నారు. ఇది సరికాదు. మందులతో పాటు మంచి జీవనశైలితోనే ఆరోగ్యం మెరుగవుతుంది.

– డాక్టర్ రాంబాబు, డయాబెటాలజిస్టు, సూపరింటెండెంట్, రాజమహేంద్రవరం జీజీహెచ్

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	26,000
గటగట	23,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

పారంరేటు	125-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	236-00
స్కిన్‌లెస్	266-00

అత్త మందలించిందని వివాహిత ఆత్మహత్య



సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మదర్‌థెరిసా సెంటర్ సమీపంలో గుర్రం సత్య శ్యామలాంబిక(22) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతురాలి తండ్రి దొడ్డిపట్ల వీరబాబు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతానగరం శ్రీరామనగరానికి చెందిన గుర్రం మణి వీరఫణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. సుమారు నాలుగేళ్ల క్రితం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరానికి చెందిన సత్య శ్యామలాంబికతో వీరఫణీంద్రకు వివాహమైంది. వీరికి రెండున్నరేళ్ల బాబు ఉన్నాడు. భార్య, బాబును సీతానగరంలో ఉంచి ఉద్యోగ రీత్యా వీరఫణి హైదరాబాద్‌లో ఉంటున్నారు.

బాబుకు సిరప్ పట్టించడంపై గొడవ..

అయిదు రోజులుగా చిన్నారికి ఆరోగ్యం బాగుండకపోవడంతో సిరప్ ఇస్తున్నారు. శుక్రవారం రెండు సిరప్‌లు కలిపి పట్టిస్తుండటంతో ఆమె అత్త చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అత్త మందలించడంతో గదిలోకి వెళ్లిన సత్య శ్యామలాంబిక ఉరేసుకున్నారు. మృతురాలి మరిది అదే సమయంలో పాలం నుంచి ఇంటికొచ్చారు. కిటికీలో నుంచి ఆమె ఉరేసుకున్నట్లు చూశారు. చుట్టుపక్కల వారి సహకారంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి కొన ఊపిరితో ఉన్న ఆమెను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. శవపంచనామా నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన కుమార్తె మృతికి అత్త, మరిది కారణమని ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీను నాయక్ కేసు నమోదు చేశారు.

92.7 FM Rajamahendravaram
Mee FM 92.7

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 94909 92552

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ కార్తికేయ బిల్డింగ్ మెటీరియల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్, తండ్రి : శ్రీ ఆదినారాయణ మద్దిపట్ల, డి.నెం.6-2-12, దుద్దుపూడి వారి వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534350. శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్, తండ్రి: శ్రీ ఆదినారాయణ మద్దిపట్ల, డి.నెం.6-2-12, దుద్దుపూడి వారి వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534350.

డిమాండ్ నోటీసు తేది: 10-06-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : రూ.76,57,342/-

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.07-11-2026 నాటికి రూ.1,21,27,638/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ముసుగుపటి చెల్లింపులు / జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు :

తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు ఎస్‌ఆర్ఓ, డి.నెం.6-2-9 లోని 6వ వార్డు వద్ద 300 చ.గ.ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు అందు నిర్మించిన టైల్ రూఫ్‌డ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్ గారి పేరున కలదు. (రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4040/2005, తేది.19-12-2005 ప్రకారం) : హద్దులు: తూర్పు: శ్రీ డి. రామారావు గారికి చెందిన ఆస్తి, పడమర : వీధి, దక్షిణం : కామన్ ఏరియా, ఉత్తరం: డి. శ్రీరాములు మరియు మొ॥ వారికి చెందిన ఇల్లు.

రిజర్వు ధర : రూ.65,00,000/- ధరావత్తు : రూ.6,50,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 30-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:16-11-2026 నుండి 29-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయిందీ, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డెట్ రికవరీ ట్రిబ్యునల్ (DRT) / అప్పెలేట్ ట్రిబ్యునల్ (DRAT) / హైకోర్టు / సుప్రీం కోర్టు నుండి ఈ విషయంలో మంజూరు చేయబడిన స్టే / స్టేటస్ కో కారణంగా బ్యాంకుకు పంపిన వేలం విక్రయ మొత్తాన్ని తిరిగి ఇవ